31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

బుధవారం 17 జూన్ 2026 పేజీలు : 8

## పల్లె దవాఖానాను ప్రారంభించిన ఎంపీ, ఎమ్మెల్యే



**చురకలు విలేకరి, రాయికల్, జూన్16 :** రాయికల్ మండలం ధర్మాజీపేట గ్రామంలో 23 లక్షల నిధులతో చేపడుతున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పల్లె దవాఖానా ను ఎంపీ అరవింద్,ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మంగళవారం ప్రారంభించారు. గ్రామీణ ప్రజలు వైద్య సేవలు పొందేందుకు పల్లె దవాఖానలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని అన్నారు. ఈ కార్యక్రమంలో లైబ్రరీ ఛైర్మెన్ సంగనబట్ల దినేష్ ,ఆత్మ ఛైర్మెన్ కాటిపెల్లి గంగారెడ్డి,సర్పంచ్ గంగారెడ్డి, ఛైర్మన్ ఏనుగు ముత్యం రెడ్డి, జిల్లా వైద్య అధికారి సుజాత, తాహసిల్దార్ నాగార్జున, ఎంపీడీవో చిరంజీవి, డి ఈ మిలింద్,బిజెపి జగిత్యాల్ నియోజకవర్గ ఇన్చార్జ్ బోగ శ్రావణి, మండల నాయకులు కోల శ్రీనివాస్ రవీందర్ రావు మోర హన్మాండ్లు,సంధ్య రాణి సురేందర్ నాయక్, అచ్యుత రావు, ఏనుగు మల్లారెడ్డి, మారంపల్లి స్నేహలత హరీష్,వెంకటేష్,పల్లికొండ గంగరాజం,మొకిద్,పురుస్తోతం తదితరులు పాల్గొన్నారు.

# పదవి శాశ్వతం కాదు...ప్రజా సేవే ముఖ్యం...

- ◆అభివృద్ధి కార్యక్రమంలో ఎంపీ అరవింద్ రాజకీయం
- ◆సభ మర్యాద లేకుండా మధ్యలో వెళ్లిన ఎంపీ
- ◆ఎంపీ కోసం గ్రామస్తులతో కలిసి 2 గంటలు వేచి ఉన్న బీజేపీ నాయకులు
- ◆రాజకీయాల్లోకి రాకముందే సేవా కార్యక్రమాలు
- ◆వడ్లు,మక్కల కొనుగోలు లో కేంద్రం విఫలం
- ◆జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్



**చురకలు విలేకరి, రాయికల్, జూన్16 :** అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎంపీ అరవింద్ రాజకీయ అంశాలు లేవనెత్తి సభ మర్యాద లేకుండా మధ్యలో వెళ్లడం సరైన పద్ధతి కాదని ఎంపీ పదవి శాశ్వతం కాదు ప్రజాసేవే ముఖ్యంగా పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం రాయికల్ మండల ధర్మాజి పెట్ గ్రామంలో ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రారంభం కార్యక్రమంలో పాల్గొన్న జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్, ఎంపీ అరవింద్ పాల్గొన్నారు. ఎంపీ మాట్లాడుతూ నాతో రాజకీయాలు చేయవద్దు జగిత్యాలలో ఎవరు ఏ పార్టీలో ఉన్నారో తెలియదు అంటూ ఫ్లెక్సీ లకు పెట్టిన డబ్బులు దావఖన కు అందిస్తే అభివృద్దైనా జరిగేదని పల్లె దవాఖాన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం 20 లక్షల నిధులు విడుదల చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కేవలం మూడు లక్షల నిధులు మాత్రమే ఇచ్చిందంటూ ఎంపీ అరవింద్ అక్కడ ప్రజలకు వివరించి అక్కడి నుండి వెళ్లిపోయారు.అనంతరం ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నుండి వెళ్లిన పన్నుల నుండి వచ్చిన నిధులే కేంద్రం ఇచ్చింది తప్ప మరి ఏమి కావన్నారు.రాష్ట్ర ప్రభుత్వం నుండి పన్ను లు వెళ్లకపోతే కేంద్ర ప్రభుత్వానికి నిధులు ఎక్కడివన్నారు. మాట మాట్లాడితే కాంగ్రెస్తో కలిసి పని చేస్తున్నావు కాంగ్రెస్ ఎమ్మెల్యే వి అంటున్నారు. అవును అవసరమైతే నేను కాంగ్రెస్ సభ్యత్వం తీసుకుంటాను అంటూ

2లో

## మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం



- ◆తక్షణ ఆర్థిక సాయం అందించిన మంత్రి అడ్లూరి

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 16 :** ధర్మపురి నియోజకవర్గం ధర్మారం మండలం నంది మేడారం గ్రామంలో సోమవారం జరిగిన విద్యుత్ ప్రమాదంలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన కట్ట అశోక్ కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు.నంది మేడారంగ్రామ ప్రైవేట్ ఎలక్ట్రీషన్ కట్ట అశోక్ విద్యుత్తు మరమ్మత్తులుచేస్తూ విద్యుదాఘాతానికి గురయ్యి తీవ్ర గాయాలు కాగా కరీంనగర్ ఆసుపత్రికి తరలించి ప్రాథమిక చికిత్స అందించి హైదరాబాద్ యశోద ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగ పరిస్థితి విషమించడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ అశోక్ సోమవారం రాత్రి మృతి చెందారు.ప్రైవేట్ ఎలక్ట్రీషన్ మృతి విషయం తెలుసుకున్న రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్

2లో

## ప్రధానమంత్రి ఉజ్వల పథకంతో మహిళల ఆరోగ్య రక్షణ

- ◆నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 16 :** మహిళల ఆరోగ్య రక్షణకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రధానమంత్రి ఉజ్వల పథకం అమలు చేస్తుందని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. మంగళ వారం జగిత్యాల పట్టణంలోని 37వ వార్డుకు చెందిన ఉజ్వల పథకం లబ్దిదారురాలు పుల్ల మౌనిక రమేష్ను ఎంపి అర్వింద్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు డా.బోగ శ్రావణిలు కలిశారు.ఈ సందర్భంగా ఎంపి అర్వింద్ మాట్లాడుతూ మహిళల ఆరోగ్య రక్షణకు చేపట్టిన ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం ఎంతో ఉపయోకరంగా ఉందని, ఇలాంటి పథకాన్ని అమలు చేస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం జగిత్యాల రూరల్ మండ లంలోని మోరపల్లి గ్రామానికి చెందిన కర్నె రాజేందర్ రెడ్డి నేషనల్ లైవ్ స్టాక్ మిషన్ ద్వారా రూ.1కోటి నిర్మించిన గొర్రెల పెంపకం యూనిట్ను కేంద్ర ప్రభుత్వం 50శాతం సబ్సిడితో ఏర్పాటు చేయగా,ఎంపి అర్వింద్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు,జగిత్యాల పట్టణ అధ్యక్షులు, స్థానిక వార్డు కౌన్సిలర్ కొక్కు అనిత-గంగాధర్, జిల్లా,పట్టణ పదాధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రహదారిపైనే రోగిని పరీక్షించిన డాక్టర్ సంజయ్

- ◆ ఓ వైపు వైద్యం,మరో వైపు సమస్యల పరిష్కారం
- ◆ ఎక్కడ ఉన్న ప్రజలతోఎమ్మెల్యే సంజయ్ మమేకం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (16) :** వృత్తి రీత్యా వెన్నెముక శస్త్ర చికిత్స నిపుణుడైన సంజయ్ కల్వకుంట్ల, ప్రజాసేవపై మక్కువతో ప్రజాజీవితంలోకి అడుగుపెట్టారు. ఉచిత వైద్య శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు చేరువైన ఆయన, మొదటి ప్రయత్నంలోనే ఎమ్మెల్యేగా గెలుపొందారు.మలుపుతో ఒక మెట్టుపైకి ఎదిగినా..తాను మాత్రం ప్రజలకు మరింత అందుబాటులో ఉంటున్నారు.ఇంటి వద్ద ఉన్నా పర్యటనలో ఉన్నా ఎక్కడ ఉన్నా తక్షణమే స్పందిస్తున్నారు. తన వద్దకు వచ్చిన ప్రతి సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తున్నారు.ఒక ఎమ్మెల్యేగానే కాదు, ఒక వైద్యుడిగా అనారోగ్య బాధితులకు భరోసా ఇస్తున్నారు. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని వర్షకొండ గ్రామంలో మండల నాయకుల తో కలిసి మంగళవారం ఓ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ మెట్ పల్లి పటణనికి తిరుగు ప్రయాణం లో అమ్మకపెట్ శివారులో సత్తెక్కపెల్లి గ్రామనికీ చెందిన మరిపెళ్ళి నర్సగౌడ్ కు గత కోంత కాలంగా వెన్నుపూస నోప్పితో బాదపడుతుండగా డాక్టర్ సంజయ్ పరిక్షచేసి మందులు రాశారు. మరోమారు పరీక్ష చెసుకునెందుకు అందుబాటులో ఎమ్మెల్యే ఉన్నరన్న సమాచారం మేరకు రహదారి సదరు రోగి అగగా వెంటనే రహదారి పైనే కారును అపి మరోసారి పరిక్షించి మందులు రాసి పంపారు. ఎమ్మెల్యే పనితీరు కు పలువురు ఫిదా అవుతున్నారు.

## అందరి సహకారంతో కొనసాగుతున్న సమ్మె

-యూనియన్ అధ్యక్షులు కల్లేపల్లి రవి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 16 :** అందరి సహకారంతో మార్బుల్, టైల్స్ అండ్ గ్రానైట్ యూనియన్ చేపట్టిన బంద్ విజయవంతంగా కొనసాగుతోందని యూనియన్ అధ్యక్షులు కల్కేపల్లి రవి తెలిపారు. మంగళవారం యూనియాన్ కార్యాలయంలో నాయకులతో కలిసి మాట్లాడుతూ ఈనెల 10న ప్రారంభమై 20 వరకు కొనసాగనున్న బంద్‌ను ప్రశాంతంగా నిర్వహిస్తున్నామన్నారు. బంద్ కొనసాగుతున్న తీరుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బంద్‌కు సహకరిస్తున్న మేస్త్రీలు, ఇంటి యజమానులు, బిల్డర్లకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో రాబోయే మరో 4 రోజుల పాటు అందరూ సహకరించి బంద్‌ను విజయవంతం చేయాలని రవి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కళ్ళేపల్లి మోహన్, తిరుమల్, గడ్డం మధు, రవీందర్ రావు, పప్పు,రాజేష్, లోకేష్, రమేష్, శ్రీనివాస్, సదయ్య, రవీందర్, శ్రీశైలం, మనీష్, సురేష్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకుంటాం



**మొదటి పేజీ తరువాయి...**కుమార్ మంగళవారం ఉదయం గాంధీ ఆసుపత్రిలో మృతుని కుటుంబాన్నికలిసి పరామర్శించి మృతదేహానికి నివాళు లర్పించారు.రూ. 20వేల ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికిఅందజేసి మనోధైర్యం కల్పించి ప్రమాదం పై విచారణ జరిపించి బాధ్యుల పై చర్యలు తీసుకుంటామని తెలిపారు.మంత్రి తోపాటు నంది మేడారం గ్రామ సర్పంచ్ వీర్ పాల్, ధర్మారం మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## వి. హనుమంతరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు " సంగీతం "

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 16 :** మాజీ రాజ్యసభ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వి.హనుమంతరావుకు హైదరాబాదు లోని తన నివాస గృహంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సంగీతం శ్రీనివాస్ శాలువా కప్పి పూలగుచ్ఛం ఇచ్చి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు.నిండు నూరేళ్లు మరెన్నో జన్మ దినోత్సవాలు జరుపుకోవాలని శ్రీనివాస్ ఆకాంక్షించారు.



# బాలల స్నేహపూర్వక మండలంగా తిమ్మాపూర్‌ను తీర్చిదిద్దుదాం

**-" కిషోర్ బాలికల సంఘాలకు 'మిషన్ వాత్సల్య, హెల్ప్‌లైన్ సేవలపై అవగాహన**



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్, జూన్ 16 :** బాలల స్నేహపూర్వక మండలంగా తిమ్మాపూర్‌ను తీర్చి దిద్దడమే లక్ష్యంగా అధికారులు, స్వచ్ఛంద సంస్థలు ముందడుగు వేస్తున్నాయి.కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో డిఆర్డిఏ ఆధ్వర్యం లో 'స్నేహ కిషోర్ బాలికల సంఘాల'కు ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సదస్సులో బాలికలకు సమాజంలో ఎదురయ్యే పలు అంశాలపై కులంకషంగా అవగాహన కల్పించారు. ముఖ్యంగా మిషన్ వాత్సల్య, చైల్డ్ హెల్ప్ లైన్ సేవలు, ఆపదలో ఉన్న పిల్లలను ఆదుకునేందుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ సేవల గురించి వివరించారు .బాల్య వివాహాల నిరోధం,బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, వాటి వల్ల బాలికల భవిష్యత్తు ఎలా దెబ్బతింటుందనే విషయాలను నొక్కి చెప్పారు.ఆరోగ్యం – జీవన నైపుణ్యాలు: సమాజంలో ఏర్పడే రుగ్మతలను ఎలా ఎదుర్కోవాలో తెల్పుతూ..జీవన నైపుణ్యాలు,న్యూట్రిషన్ (ఆహార సమతుల్యత), హెల్త్ అండ్ శానిటేషన్, మరియు వ్యక్తిగత శుభ్రతపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఐకెపి ఎపిఎం సంపత్,ఐసిడిఎస్ సూపర్వైజర్ పద్మ,మిషన్ వాత్సల్య ప్రతినిధి సాదినేని రమేష్,చైల్డ్ హెల్ప్ లైన్ సిబ్బంది సుందరగిరి సాయికిరణ్ గౌడ్, ఎడ్ల ప్రియాంకలతో పాటు హెల్త్ సిబ్బంది, మహిళా సంఘాల వివోఏలు పెద్ద సంఖ్యలో కిషోర్ బాలికలు పాల్గొన్నారు.



# బెల్లంపల్లి రూరల్ సీఐ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సిపి

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 16 :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రూరల్ సీఐ కార్యాలయాన్ని మంగళవారం రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులు, వాటికి సంబంధించిన దర్యాప్తు వివరాలు సీఐ హనూక్ ను అడిగి తెలుసుకున్నారు. బెల్లంపల్లి రూరల్ సర్కిల్ పరిధిలో రోజువారిగా నమోదు అవుతున్న ఫిర్యాదులు,కేసులకు సంబంధించిన రికార్డులను పరిశీలించి పెండింగ్ చేసిన స్థితిగతులు,నిందితుల అరెస్టులు,కేసుల దర్యాప్తుకు సంబంధించిన ఫైళ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపి అంబర్ కిషోర్ ఝా మాట్లాడుతూ పోలీసులు విధుల



పట్ల పూర్తిగా అంకితభావంతో పని చేయాలని,ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. గ్రేవ్ కేసుల్లో జాప్యం లేకుండా నిందితులను త్వరగా అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరు పరచాలని తెలిపారు. భౌతిక పరమైన సాక్షాలతో పాటు సాంకేతిక ఆధారాలను కూడా వినియోగించాలని కోరారు. నేరాల నియంత్రణ, దొంగతనాల నిర్మూలన కోసం అనుమానాస్పద వ్యక్తులు కల్పించిన వెంటనే తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలు జరక్కుండా ముమ్మరమైన పెట్రోలింగ్ నిర్వహిం చాలని సూచించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు నిర్వహించి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చూడాలన్నారు.నేరాల నియంత్రణకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలను చైతన్య వంతులను చేయాలని కోరారు. సైబర్ నేరాలపై అవగాహన కల్పించాలని, ప్రజలు అందజేసే ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని సూచించారు.పోలీస్ స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులకు భద్రత, భరోసా కల్పించే విధంగా పోలీసు వ్యవస్థ పని చేయాలని సూచించారు. పోలీసు అధికారులతో కలిసి రూరల్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో మొక్కలను నాటారు. సిపి వెంట మంచిర్యాల డిసిపి ఏ .భాస్కర్, రూరల్ సీఐ హనూక్, ఎస్సై లు కిరణ్ కుమార్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పదవి శాశ్వతం కాదు...ప్రజా సేవే ముఖ్యం...

**మొదటి పేజీ తరువాయి...**

జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ఘాటుగా వ్యాఖ్యానించారు.రాష్ట్ర ప్రభుత్వం జిఎస్టి రూపం లో కేంద్రానికి పన్నులు కడితే 100 శాతం లో 41శాతం నిధులు మాత్రమే రాష్ట్రాలకు ఇస్తున్నారని ఫెడరల్ స్ఫూర్తి అనుగుణంగా రాష్ట్రాలకు కేంద్రం నిధులు మంజూరు చేయాలన్నారు. రాకరాక ఎంపీ అరవింద్ అభివృద్ధి కార్యక్రమాలకు హాజరైతే తమ సమస్యలను వినతులను అందించేందుకు వేచి చూసిన నాయకులు,ప్రజా ప్రతినిధులు ,గ్రామస్తుల వినతులకు ఎంపీకి కనీస పట్టింపు లేదని వాపోయారు.ఎంపీ కోసం గ్రామస్తులతో కలిసి 2 గంటలు వేచి ఉన్న బీజేపీ నాయకులు రెచ్చగొట్టే లా స్లోగన్ లు చేశారని తాను రాజకీయాల్లోకి రాకముందే పల్లెలు సేవా కార్యక్రమాలు చేశానని



తెలిపారు.ఎంపీ అహంకారంతో మాట్లాడుతున్నారని వడ్లు,మక్కల కొనుగోలు లో కేంద్రం విఫలం అయిందన్నారు.రాయికల్ కు నిధులు,బోర్నపల్లి జగన్నాద్ పూర్ బ్రిడ్జి నిధులు అడుగుతారని, మక్కల వడ్ల రైతుల సమస్యలు లేవనితుతారని,ప్రజల వినతులు,ప్రశ్నలకు భయపడి మధ్యలో వెళ్లినట్టు ఉన్నారని ఎద్దేవా చేశారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నాం ప్రతి గ్రామానికి 52 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు అయ్యాయని వివరించారు.కేంద్రం నుండి రావాల్సిన యూరియా కోత విధించడం వల్లనే రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసమే యాప్ పెట్టడం జరిగిందన్నారు. 11 లక్షల యూరియా బస్తులు అవసరం కాదు కేంద్రం యూరియా కోత విధించడం బాధాకరమన్నారు.భారత దేశ రూపాయి విలువ పతనం అవుతూ పేద,మధ్యతరగతి ఆడబిడ్డలు కొనని విదంగా బంగారం ధరలు ఆకాశాన్నంటగా పెట్రోల్ ,డీజిల్ ధరలు పెరుగుతున్నాయన్నారు.జగిత్యాల నియోజకవర్గానికి 14 పల్లె దవాఖాన లు మంజూరు చేశామని మీరు ఇతర నియోజకవర్గాల్లో, పోటీ చేసిన కోరుట్ల కు ఎన్ని పల్లె దవాఖాన లు మంజూరు చేశారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని పల్లె దవాఖాన లు మంజూరు కు కృషి చేశానన్నారు.ఈ కార్యక్రమంలో లైబ్రరీ ఛైర్మన్ సంగనబట్ల దినేష్ ,ఆత్మ ఛైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి ,మండల నాయకులు కోల శ్రీనివాస్,రవీందర్ రావు,మోర హన్మాండ్లు,సంధ్య రాణి సురేందర్ నాయక్,అచ్యుత రావు,ఏనుగు మల్లారెడ్డి,నాయకులు హరీష్,వెంకటేష్, రాజ శేఖర్,మొకిద్, పురుషోత్తం, మల్లేష్,పల్లికొండగంగరాజు,స్నేహలత, తదితరులు పాల్గొన్నారు.

# పాఠ్యపుస్తకాలు,నోట్ బుక్స్ వచ్చేశాయ్....!

**- జాప్యం లేకుండా పంపిణీకి ప్రణాళిక సిద్ధం**
**- పలు పాఠశాలలో పుస్తకాల పంపిణీ ప్రారంభం**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జున్ (16) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు పంపిణీ చేసేందుకు అవసరమైన ఉచిత పాఠ్య పుస్తకాలు,నోట్ బుక్స్ మండల విధ్యశాఖ అదికారి కార్యలయంకు చెరగా,వాటిని స్కూల్‌లకు ప్రదానోపాధ్యయులకు అందచేసి అయా స్కులలో బద్రపరచారు.పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.మండలంలో ప్రభుత్వ పాఠశాలలు మొత్తం 31వరకు ఉండగా ఒకటి నుంచి పది వరకూ విద్యార్థులు 2245మందికి విధ్యర్దులు చదువు తున్నారు. గ్రామలోని పాఠశాలలలో పంపిణీ చేసేందుకు విధ్యశాఖ అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. మండల కేంద్రాల నుండి గ్రామలలోని పలు పాఠశాల ఉపాధ్యాయులు పుస్తకాలను తరలించి ఆన్లైన్లోనే పుస్తకాల జాబితా,ఎన్ని వచ్చాయి.ఎన్ని పంపిణీ చేశారనే మొత్తం ఇండెంట్ను నమోదు చేస్తుండడంతో..అంతా పారదర్శకంగా జరుగుతోంది.జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్, తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామాపుర్, ఫకిర్ కోండాపుర్,వేములకుర్తి,బర్దిపుర్, ములరాంపుర్,ఎర్దండీ, కోమటీకోండపుర్ ,వర్షకోండ,డబ్బ,అమ్మకపెట్, ఎర్రాపుర్,ఇబ్రహీంపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్ గ్రామలలోని ప్రాథమిక, పాథమికోన్నత,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు సంబంధించిన పుస్తకాలు 10202,కస్తురిబాగురుకులపాఠశాల,మౌడల్ స్కుల్ సంబదిత పుస్తకాలు 4051 తెరవడానికి ముందే పుస్తకాలను పాఠశాలలో సిద్దంగా ఉంచి విధ్యర్దులకు అందిచే ఎర్పాట్లను చేస్తున్నరు.మెత్తం 14253 పాఠ్యపుస్తకాలు వచ్చాయి. ఇప్పటికే వివిధ పాఠశాల లో పుస్తకాలు పంపిణీ ప్రారంభించారు.విధ్యసవతర్సం ప్రారంభించడానికీ ముందే అవసరం ఉన్న పాఠ్యపుస్తకాలు తెప్పించి విధ్యర్దులకు అందుబాటులో ఉంచారు.

**విద్యార్థుల సంఖ్య ఆధారంగా పంపిణీ చేస్తున్నాం**

**బండారి మధు మండల విద్యాధికారి**



పాఠశాలల్లోని ఒకటవ తరగతి నుండి పదవతరగతి వరకు చదువుకునే విద్యార్థుల సంఖ్య అధారంగా పాఠ్యపుస్తకాలు వచ్చాయి.ఇప్పటికే పాఠశాలలో బద్రపరిచి ఉంచాం పలు చోట్లపంపీణీ చేస్తున్నాం.మాడల్ స్కూల్, కస్తురిబాగురుకులకు విధ్యశాఖ నుండి నెరుగా వెళ్ళాయి.ఉపాధ్యాయులు పంపీణీ చేస్తారు.

# ఆలయాల కమిటీ చైర్మన్‌గా కోటగిరి కిరణ్

**- 17 మందితో వేములకుర్తి నుతన కార్యవర్గం ఏర్పాటు**



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం జున్ (16) :**

జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలో అలయకమిటీ కమిటీ సమావేశం మంగళవారం జరిగింది.నుతన అలయకమిటి ఎర్పాటు 16 కులసభ్యులు కలిసి సమావేశం నిర్వహించుకున్నారు.అలయకమిటీ చైర్మన్‌గా కోటగిరి కిరణ్,ఉపాధ్యక్షుడిగా బుర్రి ముత్యం,కోశాధికారిగా కత్రోజి సాయి కుమార్,రైటర్‌గా గుడ్ల అశోక్‌ల ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలయకమిటీ సభ్యులుగా తులి శ్రీధర్,తోట రాజగౌడ్,అరె నారయణ,దోనికెన జగదిశ్,బస మల్లెష్,రాధారపు లింగం,బక్కి పోశయ్య,మైలరపు గంగాధర్, బుక్య కైలాష్,నేమురి అశోక్,కుంబల మల్లయ్య,కనుక రాజేంధర్,కుంబాల నారయణలతో నుతన కమిటీ ఎర్పాటు జరిగింది.కమిటీ ఎర్పాటు అనతరం అతి పురతన శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి అలయంలో ప్రత్యేక పుజలు నిర్వహించారు.నుతన కమిటీ సభ్యులకు అలయ అర్చకులు మంత్రరాజం జానకిరామకృష్ణ చార్యులు,పాలిక మణిదిప్ చారి ఆశీర్వచనం చేశారు. నుతన అలయ కమిటీ సభ్యులను గ్రామస్తులు,యువకులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.



# యువకుల ఔదార్యం

**- గోదావరిలో పోయిన ఉంగరాన్ని తిరిగి వెతికిచ్చిన యువకులు**
**-యువకులను సన్మానించిన గంగమాత అలయకమిటీ చైర్మన్,సర్పంచ్,ఎండోమెంట్ అధికారులు**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (16) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని ఎర్దండి గ్రామం లోని గోదావరి నదికి మంగళవారం మెట్ పల్లి పట్టణానికి చెందిన అరుణ్ దంపతులు మొక్కులు తీర్చుకోవడానికి పుణ్య స్నానం చేస్తుండగా వారి చేతి వేలికి ఉన్న పతానం ఉంగరం నీటి లో పడిపోయింది. భక్తురాలు భక్తురాలు కన్నింటి పర్యాంతాం అయ్యారు.గమనించిన అక్కడికి స్నానము చేయడానికి వచ్చిన ఎర్ధండి గ్రామ యువకులు పెంబి నకుల్, చల్లగారిగే రోహిత్,బర్లపాటి విశ్వేశ్వర్,చిలుకూరి రామ్ చరణ్,పెంబి శశి,నలిమేల మోక్షిత్,బర్లపాటి శ్రీ చరణ్ లు వారి భాధను అర్థం చేసుకొని 2 గంటలకు పై బడి శ్రమించి నీటిలో పోయిన ఉంగరాన్ని వెతికి అరుణ్ దంపతులకు అందించారు.అనంతరం అరుణ్ దంపతులు ఆ యువకులకి కృతజ్ఞతలు తెలిపారు.తమ సహాయానికి ఆ యువకులకు డబ్బులు ఇచ్చిన నిరాకరించి తమ నిజాయితీ ని చాటుకున్నారు.వీరిని గోదవరి కి వచ్చిన భక్తులు గ్రామస్తులు ఎండోమెంట్ అధికారులు యువకులను ప్రశాంశించారు. నిజాయితీ గుర్తించిన గంగమాత ఆలయ కమిటీ చైర్మన్ నాచుపల్లి రాజ్ కుమార్,గ్రామ సర్పంచ్ కల్లెడ గంగాధర్ , పలువురు నాయకులు గ్రామ పంచాయతీ ఆవరణలో శాలువలతో సన్మానించారు.ఆపద సమయంలో ఆదుకొని ఆదర్శం గా నిలవాలని కొనియాడారు.

# నేటినుండి యాప్ ద్వారా యూరియా విక్రయాలు

**-ఎంఏఓ సాయికిరణ్**



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, జూన్ 16 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల రైతులు యూరియా కొనుగోళ్ల కోసం ఫర్టిలైజర్ యాప్ ద్వారా బుధవారం నుండి బుక్ చేసుకోవాలని మండల వ్యవ సాయాధికారి సాయికిరణ్ తెలిపారు.జిల్లాలో యూరియా బుకింగ్ యాప్ ఓపెన్ అయిందని,మండలంలో 14 ఫర్టిలైజర్ షాపుల్లో 12,154 బస్తాల యూరియా అందుబాటులో ఉందని, కేవలం యాప్ ద్వారానేరైతులుతమకు అవసరమయ్యే యూరియా కొనుగోలు చేసుకోవాలని ఎంఏఓ స్పష్టం చేశారు.యాప్ ఇన్ స్టాల్ చేసి,లాగిన్ అయి సాగువివరాలు జోడించి, యూరియా బ్యాగ్‌లు బుక్ చేయాలని తెలిపారు.ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అంగన్వాడి కేంద్రాల్లో అక్షరాభ్యాసం నిర్వహణ



**చురకలు ప్రతినిధి కోరుట్ల, జూన్ 16 :** అమ్మ మాట - అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణంలోని అంగన్వాడి కేంద్రాల్లో మంగళవారం అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు.భీమునిదుబ్బ-2 అంగన్వాడి కేంద్రంలో అక్షరాభ్యాసంతో పాటు తల్లులకు ఈసీసీఈ పై అవగాహన కల్పించారు. అలాగే అంగన్వాడి కేంద్రాల్లో నూతన అడ్మిషన్ల ప్రక్రియను ప్రారంభించారు.ఈ సందర్భంగా సూపర్వైజర్ భారతి మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులకు అవసరమైన పౌష్టికాహారం ప్రాథమిక విద్య అందుబాటులో ఉంటాయని తెలిపారు. మూడు సంవత్సరాలు నిండిన చిన్నారుల ను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని ఆమె తల్లిదండ్రులకు సూచించారు. తల్లిదండ్రులు తమ నివాస ప్రాంతానికి సమీపంలోని అంగన్వాడి కేంద్రాల్లో చిన్నారులను చేర్పించి వారి శారీరక మానసిక వికాసానికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు హిమగిరి, అన్నం లక్ష్మి,కల్వకోట హేమలత,చింత అరుణ,ప్రసన్న లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లమ్మ హుండీ లెక్కింపు



**చురకలు విలేకరి, మెట్‌పల్లి రూరల్, జూన్ 16 :** దేవాదాయ ధర్మాదాయ శాఖ శ్రీ ఎల్లమ్మ దేవాలయం లో కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం జరిగిన జాతర సందర్బంగా వివిధ సేవ టికెట్స్ ద్వారా వచ్చిన ఆదాయము 67700 అమ్మవారి హుండీల ద్వారా 9120 రాగా మొత్తము ఆదాయము రూ.76820 ఆదాయం వచ్చిందని జిల్లా డివిజన్ పరిశీలకులు ఎం రాజా మొగిలి వివిధ ఆలయాల దేవాదాయ శాఖ డిప్యూటేషన్ స్టాప్ కల్వకుంట్ల అనిల్ రావు తెలిపారు.ఈ మేరకు పోలీస్ శాఖ వారు భక్తులకు ప్రయాణికులకు ట్రాఫిక్ సమస్య రాకుండా పర్యవేక్షణ చేయగా అమ్మవారికి మొక్కులు చెల్లించుకోవడం కోసం ఈ వారం భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు.భక్తులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా దేవాలయం నిర్వాహణ జరిపినట్లు దేవాలయ కార్యనిర్వహణ అధికారి కే.కాంత రెడ్డి తెలిపారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట



**చురకలు విలేకరి,ధర్మపురి, జూన్ 16 :** ధర్మపురి పట్టణంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ధర్మపురి అంగన్వాడీ సెంటర్లలో అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి పిల్లలతో సామూహిక అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు.జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆడెపు భాస్కర్ చేతుల మీదుగా స్కూల్ యూనిఫామ్స్ డిస్ట్రిబ్యూట్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఆడెపు భాస్కర్, ఆలయ ఈవో శ్రీనివాస్, ఏసిడిపిఓ మౌనిక,సూపర్వైజర్ స్వప్న ,ధర్మపురి మున్సిపల్ కౌన్సిలర్లు జింజర్ కానీ సువర్ణ, వీర వేణి నాగలక్ష్మి, జక్కు పద్మ, సంగి ఆనందు,చీపిరిశెట్టి రాజేష్, పవన్,అంగన్వాడీ టీచర్లు, ఆయలు,పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫర్టిలేజర్ యాప్ ద్వారానే యూరియా బుకింగ్ చేసుకోవాలి

**-మండల వ్యవసాయ శాఖ అధికారి ఆకు రాజ్ కుమార్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం జున్ (16) :** ఫర్టిలేజర్ యాప్ ద్వారానే యూరియా బుకింగ్ చెసుకోవాలని జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండల వ్యవసాయ శాఖ అదికారి అకు రాజ్ కుమార్ అన్నారు.ఈసందర్భంగా మంగళవారం రాజ్‌కుమార్ మాట్లాడుతూ మండలంలో బుధవారం యూరియా బుకింగ్ యాప్ అమలు అవుతుందని రైతులకు యూరియా ఎరువుల పంపిణీని మరింత పారదర్శకంగా,సులభతరంగా నిర్వహించేందుకు ప్రభుత్వం రూపొందించిన ఫర్టిలేజర్ యాప్ ద్వారా యూరియా బుకింగ్ కోసం రైతులు ముందుగా గూగుల్ ప్లే స్టోర్ నుండి ఫర్టిలేజర్ యాపును డౌన్‌లోడ్ చేసుకోవాలి.అనంతరం తమ మొబైల్ నంబర్‌తో లాగిన్ అయి,పట్టాదారు పాస్‌బుక్‌ను ఎంపిక చేసుకుని పంట వివరాలను నమోదు చేయాలి.ఆ తర్వాత అవసరమైన యూరియా బస్తాల సంఖ్యను నమోదు చేసి బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు.రైతులు ఇంటి నుంచే యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవచ్చని తెలిపారు. బుకింగ్ పూర్తయిన తర్వాత రైతులకు ఒక బుకింగ్ నంబర్ కేటాయించబడు తుందని,ఆ నంబర్‌ను రైతులు తాము ఎంపిక చేసుకున్న ఎరువుల విక్రయ కేంద్రం (డీలర్) వద్ద చూపించి యూరియా పొందవచ్చని,కౌలు రైతులు కూడా యాప్‌లో అందుబాటులో ఉన్న టెంట్ పార్మర్ ఆప్షన్‌ను ఎంపిక చేసుకుని యూరియా బుకింగ్ చేసుకోవచ్చని.యూరియా బుకింగ్ ప్రక్రియలో రైతులకు అవసరమైన సహాయాన్ని సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారులు (ఎఇఓలు), ఎరువుల విక్రయదారులు (డీలర్లు) మరియు సహకార సంఘాల సిబ్బంది అందిస్తారన్నారు.మండలంలోని రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.

# ధర్మపురి అభివృద్ధికి కృషి

**-ధర్మపురి మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి**



**చురకలు విలేకరి, ధర్మపురి, జూన్ 16 :** ధర్మపురి పట్టణ అభివృద్ధి కి కృషి చేస్తానని మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి అన్నారు.ధర్మపురి అభివృద్ధిలో భాగంగా మంగళవారం పట్టణంలోని 12వ వార్డులో రూ.30లక్షల నిధులతో మంజూరైన నూతన సీసీరోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి శంకు స్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ,పట్టణ ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించడం మున్సి పాలిటీ ప్రధాన లక్ష్యమని తెలిపారు. వార్డుల వారీగా ప్రజల అవసరాలను గుర్తించి రోడ్లు, డ్రైనేజీలు, వీధి దీపాలు తదితర అభివృద్ధి పనులను చేపడుతు న్నామని పేర్కొన్నారు.12వ వార్డులో చేపట్టనున్న ఈ సీసీ రోడ్డు మరియు డ్రైనేజీ నిర్మాణం పూర్తయితే స్థానిక ప్రజలకు రవాణా సౌకర్యం మెరుగు పడటంతో పాటు వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని అన్నారు.ధర్మపురి పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని,ప్రజల మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ సహకారంతో మరిన్ని అభివృద్ధి కార్యక్ర మాలు చేపడతామని ఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలోవార్డు కౌన్సిలర్ చుక్క సంధ్య, సంగి ఆనంద్, జంజీరికాని సువర్ణ, ఆలయ మాజీ చైర్మన్,జక్కు రవీందర్,మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు అరుణ,సుల్తానా,మున్సిపల్ అధికారులు ,వార్డు ప్రజాప్రతినిధులు, మరియు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

**-జిల్లా కలెక్టర్‌ను కోరిన మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, జూన్ 16 :** ఎస్ఐఆర్ పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిం చాలని కోరుతూ మంగళవారం మాజీ జడ్పి చైర్పర్సన్ దావ వసంత సురేష్ జగిత్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎస్ఐఆర్ సంబంధిత అంశాలపై గ్రామీణ,పట్టణ ప్రాంతాల ప్రజలకు పూర్తి అవగాహన లేకపోవడం వల్ల అనేక అపోహాలు సందేహాలు ఏర్పడుతున్నాయని అన్నారు. ఎస్ఐఆర్ యొక్క ముఖ్య ఉద్దేశం కొత్త అర్హులైన ఓటర్లను చేర్చడం ఓటర్ల తప్పులు ఉంటే సరి చేయడం మరణించిన లేదా అనరులైన వ్యక్తుల పేర్లు తొలగించడ మన్నారు.అందువల్ల జిల్లా వ్యాప్తంగా ప్రజలకు ఎస్ఐర్ యొక్క ఉద్దేశం విధి విధానాలు ప్రయోజనాలు మరియు ప్రజలకు ప్రజలు అనుసరించవలసిన ప్రక్రియ గురించి స్పష్టమైన అవగాహన అవగాహన కల్పించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు,సమావేశాలు నిర్వహించాలని,ఈ కార్యక్రమాల ద్వారా ప్రజలకు సరైన సమాచారం అందించడం అందడంతో పాటు ప్రభుత్వ సేవలు మరియు పథకాలు అమలులో మరింత భాగస్వాములు



అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ తాటిపర్తి విజయలక్ష్మి,నాయకులు వెంకటేశ్వరావు ఆనంద్ రావు,తుమ్మ గంగాధర్,మాజీ కౌన్సిలర్‌లు గాజుల రాజేందర్,కల్లె పెల్లి దుర్గయ్య,మాజీ సర్పంచ్‌లు బుర్ర ప్రవీణ్ గౌడ్, ఎల్లా రాజన్న జక్కుల తిరుపతి, పాక్స్ డైరెక్టర్ పొచమళ్ళు బాలే చందు, ప్రణయ్,మనోజ్,గుండా మధు, రాజేష్, అనురాధ,బొల్లరపు కళ్యాణి నవీన్, అరుముల్ల మానస శివకుమార్, రూప తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీపీఎస్ పాఠశాల పునఃప్రారంభం



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 16 :** మండలంలోని వెంకటరావు పేట గ్రామంలో మూడు సంత్సరాల నుండి మూత పడిన ఎంపీపీఎస్ స్కూల్ను సర్పంచ్ కానుముల వెంకటేశ్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి కేతిరి దామోదర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందతుందని గ్రామస్తులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని బడిని కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంతడుపుల పుష్పలత-నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి వేల్పుల సురేష్, ఉప సర్పంచ్ తోట గంగారెడ్డి, ప్రధానోపాధ్యాయులు హరిబాబు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కొండగట్టు అంజన్నను దర్శించుకున్న ఎమ్మెల్సీ



**చురకలు విలేకరి, మల్యాల, జూన్ 16 :** మాల్యాల మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి దేవస్థానాన్ని విజయవాడ ఎమ్మెల్సీ ఎండి రహుల్ల దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయానికి చేరుకున్న ఆయనకు దేవస్థాన అధికారులు, అర్చకులు ఆలయ సంప్రదాయం ప్రకారం ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కుటుంబ సభ్యులతో కలిసి దర్శన భాగ్యం పొందారు. ఆలయ ప్రధాన అర్చకులు జితేందర్ స్వామి వేద మంత్రోచ్చారణల మధ్య ఆశీర్వచనం అందించి, స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ సూపరిండెంట్ ఉపాధ్యాయుల చంద్ర శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కల్వర్టు పనులకు శంకుస్థాపన



**చురకలు విలేకరి, మెట్‌పల్లి, జూన్ 16 :** మెట్‌పల్లి పట్టణంలోని 16వ వార్డులో పలు అభివృద్ధి పనులకు వార్డు కౌన్సిలర్ అరిసే వనజ, మురళి శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా వార్డులో నూతనంగా నిర్మించనున్న కల్వర్టు పనులకు మున్సిపల్ చైర్మన్ ఘనంగా శంకుస్థాపన చేశారు. ?ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ... రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వరద నీరు సజావుగా సాగిపోయేలా ఈ కల్వర్టు పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. ?వార్డు కౌన్సిలర్ అరిసె వనజ మురళి మాట్లాడుతూ... వర్షాకాలంలో మురికినీరు రోడ్డుపైకి ప్రవహించకుండా ముందస్తు జాగ్రత్త చర్యగా ఈ కల్వర్టు పనులను చేపట్టినట్లు తెలిపారు. వార్డు అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని, ప్రజలకు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి లేదా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరించి, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని వనజ మురళి వార్డు ప్రజలకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, కౌన్సిలర్లు అరికెల రాకేష్-అనూష, డి.ఇ. నాగేశ్వర్ రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ ముజీబ్, నాయకులు మ్యాడం గోపి, వెలుగందుల తిరుపతి, రాకేష్, అభిలాష్, కుమార్, భాస్కర్ చారి, తిరుసుల్ల అర్జున్, దొంతుల శ్రీనివాస్, గుండ లవకుమార్, మ్యాకల ఆనంద్, మున్సిపల్ సిబ్బంది, 16వ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్రూం ఇండ్లను మంజూరు చేయాలని వినతి



**చురకలు విలేకరి,మల్లాపూర్, జూన్ 16 :** మండలంలోని సాతారం గ్రామంలో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను తమకు కేటాయించాలని కోరుతూ సర్పంచ్ కిషన్ కు వినతిపత్రాన్ని మంగళవారం అందజేశారు. గత మూడు సంవత్సరాల క్రితం 20 బెడ్రూంలు కేటాయించగా 12మందికి మాత్రమే ఇండ్లను ఇచ్చారు.ఇంకా 8ఇండ్లు ఖాళీగా ఉన్నాయని, అట్టి ఇండ్లను అర్హులైన వారి ఇప్పించాలని పలువరు సర్పంచుకు వినతిపత్రాన్ని అందజేశారు.

# మతీన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయం

**-కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్**

**తన జన్మదినం సందర్భంగా ఉదారతను చాటిన ఎం.ఏ మతీన్**

**-400మంది పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ**




**కరీంనగర్, జూన్ 15 :** నగరంలో తరచూ ఏదో ఒక సందర్భంలో సామాజిక కార్యక్రమాలను చేపడుతూ సమాజ సేవ చేస్తున్న మతిన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు.సోమ వారం నగరంలోని శాస్త్రి రోడ్‌లో మతీన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి ప్రముఖ సామాజిక కార్యకర్త ఎం.ఏ మతిన్ జన్మదినం సందర్భంగా నగరంలోని 66 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన, సుమారు 400మంది పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ నోట్ బుక్స్, పెన్నులు,పెన్సిళ్ళను పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యేలు హాజరై మాట్లాడారు. నగరంలోని 66వ డివిజన్ కు చెందిన సామాజిక కార్యకర్త ఎం.ఏ మతిన్ తన జన్మదినం సందర్భంగా ఔదార్యాన్ని చాటడం అభినందనీయ మన్నారు. ప్రస్తుతం అకాడమిక్ ఇయర్ ప్రారంభమైన దృష్ట్యా పేద విద్యార్థులకు పెన్నులు పెన్సిల్లు నోట్ బుక్స్, స్కూల్ బ్యాగ్స్ లను పంపిణీ చేసి ఉదారతను చాటడం హర్షించదగ్గ విషయం అన్నారు.కోవిడ్ 19లో 615 కుటుంబాలకు నెలకు సరిపడా రేషన్ సరుకులను అందించారని గుర్తు చేశారు.కోవిడిలో మృతి చెందిన వారి అంతక్రియలను సైతం నిర్వహించా రన్నారు.కుల మతాలకతీతంగా అనాధ శవాలకు అంత్యక్రియలు నిర్వహించడం,ఫుడ్ ఫర్ హంగర్ కార్యక్రమం ద్వారా ప్రతి శనివారం 250 మందికి సరిపడా అంగడిలో ఉచిత భోజన కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమన్నారు. గోల్డెన్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా ఎంఏ మతినున్న హయాంలో ప్రభుత్వ ఆసుపత్రిలో 3,500లీటర్ల ప్యూరిఫైడ్ వాటర్ సిస్టంను విరాళంగా ఇచ్చారని చెప్పారు. రెగ్యులర్గా రక్తదాన శిబిరాలను నిర్వహిస్తున్నారన్నారు.మృత్యువుతో పోరాడే రోగులకు ఉచిత అంబులెన్స్ సర్వీస్ను సైతం అందుబాటులోకి తెచ్చారు. భిన్నత్వంలో ఏకత్వాన్ని చాటే విధంగా మానవసేవయే మాధవసేవ పరమావధిగా శ్రీరామనవమి సందర్భం గా అన్నదానం అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తూ రంజాన్ మాసంలో సైతం ఇఫ్తార్ విందులను ఏర్పాటు చేస్తున్నారు.



తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా మహిళలకు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడంతోపాటు వారి మానసిక ఉల్లాసానికి క్రీడలను సైతం నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు.పైన పేర్కొన్న కార్యక్రమాలను గడచిన మూడు సంవత్సరాలుగా నిర్విరామంగా కొనసాగిస్తున్నారు. కిసాన్ నగర్ లో పోచమ్మ గుడి నిర్మాణానికి భూమిని విరాళంగా ఇచ్చి ఉదారతను చాటారు. మానవాళికి నిదర్శంగా నిలిచిన బృహత్తర కార్యక్రమాలు నిర్వహిస్తూ సామాజిక సేవలో తరిస్తున్న ఎంఏ మతిన్ కు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మతిన్ అండ్ ఫ్రెండ్స్ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు తాడ వీరారెడ్డి, ఉపాధ్యక్షుడు పెద్ది వేణు, నగునూరి వేణు, మంద విజయ్, డాక్టర్ అస్మత్, మాడిశెట్టి రాము, తాళ్లపల్లి చిన్న, కీర్తి శ్రీను, డాక్టర్ అబ్దుల్ ఖుద్దుస్, మొహసీన్, అహ్మద్, గోటికార్ ప్రకాశ్, పోలోజు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో నార్కోటిక్స్ , డాగ్ స్క్వాడ్ బృందాలతో తనిఖీలు



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 16 :**

బెల్లంపల్లి పట్టణంలోని రైల్వే స్టేషన్ ప్రాంతంలో మంగళవారం నార్కోటిక్స్, డాగ్ స్క్వాడ్ బృందాలతో పోలీసులు ప్రత్యేకమైన తనిఖీలను నిర్వహించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగాన్ని అరికట్టేందుకు ఈ తనిఖీలను చేపట్టారు.పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసిపి కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రైల్వే స్టేషన్,పాన్ షాపులతో పాటు,ట్రాన్స్పోర్ట్ వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.రైల్వే పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాలు, ప్రయాణికుల సామాన్లు, అనుమానాస్పద పార్సెల్, వ్యక్తులను పరిశీలించి సోదాలు జరిపారు.ప్రయాణికులకు డ్రగ్స్ వల్ల కలిగే నష్టాలను వివరించారు. అనుమానాస్పద వ్యక్తులు,డ్రగ్స్‌కు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలపాలని సూచించారు.మాదక ద్రవ్యాల నిర్మూలన కు ప్రజలు పోలీసులకు సహకరించాలని,రక్షకు సంబంధించిన సమాచారం గోప్యంగా అందించాలని పోలీసులు సూచించారు.తనిఖీలలో బెల్లంపల్లి టూ టౌన్ ఎస్ఐ కిరణ్ కుమార్,బెల్లంపల్లి టూ టౌన్ ఏఎస్ఐ తిరుపతి,పోలీస్ సిబ్బంది,నార్కోటిక్స్, డాగ్ స్క్వాడ్ నిపుణులు పాల్గొన్నారు.

# మహిళలు వేధింపులు ఎదురైతే షీ టీమ్స్‌ను ఆశ్రయించాలి

**-షీ టీం ఎస్ఐ ఉషారాణి**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 16 :** మహిళలు ఆకతాయిల నుండి నుండి వేధింపులు ఎదుర్కొంటే వెంటనే షీ టీమ్స్ ను ఆశ్రయించాలని మంచిర్యాల జిల్లా షీ టీం ఎస్ ఐ ఉషారాణి సూచించారు. మంగళవారం జిల్లాలోని కాసిపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీలకు ప్రత్యేకంగా అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. షీ టీమ్స్ మహిళల భద్రత కోసం ప్రభుత్వం చేపడుతున్న చర్యలను, ఈవ్ టీజింగ్, సైబర్ నేరాల నివారణ, ట్రాఫిక్ నియమాలు,టీ సేఫ్ యాప్ వినియోగం, షీ టీమ్స్ సేవలపై పూర్తిగా అవగాహన కల్పించారు. మహిళలు ఎలాంటి వేధింపులకు గురైన భయపడకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలని కోరారు.అత్యవసర పరిస్థితులలో డయల్ 100,రామగుండం షీ టీం వాట్సాప్ నెంబర్ 6303923700, మంచిర్యాల షీ టీమ్స్ నెంబర్ 8712659385 లకు సమాచారం అందించాలని కోరారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను బుప్పయంగా ఉంచుతామని తెలిపారు.ప్రభుత్వం మహిళల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందన్నారు.మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన షీ టీమ్స్ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా షీ టీమ్స్ సిబ్బంది, కానిస్టేబుళ్లు సతీష్,జ్యోతి లతోపాటు ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఉపాధి హామీ మహిళా కూలీలు పాల్గొన్నారు.

## ఓదెల మల్లన్న ఆలయానికి మాస్టర్ ప్లాన్

**-ఓదెల మల్లిఖార్జున స్వామి ఆలయ అభివృద్ధికి రూ. 15 కోట్లు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 16 :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి నియోజకవర్గంలోని ప్రసిద్ధ ఓదెల మల్లికార్జున స్వామి ఆలయ పునరుద్ధరణ కోసం రూ.10కోట్ల నిధులు కేటాయించడంతో పాటు ఆలయ ప్రత్యేక నిధులు నుండి 5కోట్ల రూపాయలు (మొత్తం 15కోట్ల రూపాయలతో) అభివృద్ధి పరిచే శ్రీఓదెల మల్లిఖార్జున స్వామి వారి దేవాలయం యొక్క మాస్టర్ ప్లాన్ ను హైదరాబాద్ బొగ్గులకుంటలోని ధార్మిక భవన్ అయిన దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి కార్యాలయంలో సంబంధిత అధికారులు మరియు స్థాపతి వల్లినయాగన్ ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావుకి వివరించారు.ఈ కార్యక్రమం లో ఓదెల మండల పార్టీ అధ్యక్షులు మరియు ఓదెల ఆలయ చైర్మన్, డైరెక్టర్లు మరియు ఆలయ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారులను అంగన్వాడీలో చేర్పించాలి



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 16 :** చిన్నారులను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలి మంథని మండలం కన్నాల సర్పంచ్ గుడిసె గట్టయ్య అన్నారు.మంథని మండలం కన్నాల గ్రామపంచాయతీ ఆవరణలో ఉన్న అంగన్వాడి సెంటర్ లో మంగళవారం అంగన్వాడి చిన్నారులకు అక్షరాభ్యాసం చేపించిన గ్రామ సర్పంచ్ గుడిసె గట్టయ్య ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని ప్రతి ఒక్కరూ అంగన్వాడి సెంటర్లకు పిల్లలను పంపించి బాల్యాన్ని రూపుదిద్దుకోవాలని ప్రభుత్వం అన్ని రకాల సదుపాయాలు కల్పిస్తుందని దీనిని వినియోగించుకో కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు కీర్తన అనిల్ రజిత పద్మ సంపత్ మరియు అంగన్వాడి టీచర్ భాగ్యలక్ష్మి ఆయాలు సునీత లింగమ్మ గ్రామస్తులు మేకల రాజయ్య వంగల సుధాకర్ అంగన్వాడి పిల్లల తల్లిదండ్రులు గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

## గుగులోతు లింగం కుటుంబానికి క్లాస్‌మెంట్ల సహాయం



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 16 :** వీర్నపల్లి మండలం భూక్య తండా గ్రామపంచాయతీకి చెందిన గుగులోతు లింగం కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో మరణించారు.మంగళవారం అతని కుటుంబాన్ని 2005-2006 బ్యాచ్ పదవ తరగతి క్లాస్మేట్స్ అందరూ కలిసి పరామర్శించి అండగా ఉంటామని అదైర్య పడవద్దని భరోసా కల్పించారు.తమ వంతు ఆర్థిక సహాయంగా 40వేల రూపాయలు ఒక రైస్ బ్యాగు ఒక నూనెపీపాను వారి కుటుంబానికి అందజేసి పలువురికి ఆదర్శంగా నిలిచారు.ఈ కార్యక్రమంలో క్లాస్ మెంట్లు నాగరాజు,శేఖర్, రాజు కుమార్, సంతోష్, లింబాద్రి,రఘుపతి, గోవర్ధన్,రామస్వామి,వెంకటేష్,కాజపాష,నరేష్,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 16 :** జిల్లా వ్యాప్తంగా చేపట్ట బోయే వనమహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.మంగళవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాలభవన సముదాయం లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా అటవీ శాఖ అధికారి రాహుల్ కిషన్ జాదవ్, జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి.చంద్రయ్యలతో కలిసి జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు,జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల కమిషనర్లతో వన మహోత్సవం కార్యక్రమం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ భావితరాలకు సమతుల్య వాతావరణాన్ని అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని తెలిపారు. శాఖల వారీగా కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా అధికారులు సమన్వయం తో కృషిచేసి మొక్కలునాటి సంరక్షిం చేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈనెల 18వతేదీన సీఎం చేతుల మీదిగా వనమహోత్సవం కార్య క్రమం ప్రారంభించడం జరుగుతుందని, అదే రోజునజిల్లాలో ప్రారంభించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. 2026 వనమహోత్సవంలో భాగంగా జిల్లాలో 41 లక్షల మొక్కలు నాటడానికి లక్ష్యాన్ని నిర్దేశించడం జరిగిందని,ఈ కార్యక్ర మాన్ని విజయవంతం చేయడానికి సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.వనమహోత్సవం కార్యక్రమం లో భాగంగా నర్సరీలలోని మొక్కల వివరాలను,ప్లాంటేషన్ చేసే సైట్ల రిజిస్ట్రేషన్,సంబంధిత వివరాలను కేటాయించబడిన ఆన్లైన్ పోర్టల్‌లో నమోదు చేయాలని తెలిపారు.మొక్కలు నాటడంలో సంబంధిత అధికారులకు అటవీ అధికారులు సహాయం అందిస్తారని,మొక్కలు నాటిన తర్వాత జియో ట్యాగింగ్ పూర్తిచేసి,రోజువారీగా వివరాలను నవీకరించాలని తెలిపారు. రహదారులకు ఇరుప్రక్కల పెద్ద చెట్లు నాటాలని, నాటిన ప్రతి ఒక్క మొక్క ఎదిగేలా సంరక్షణ చర్యలు చేపట్టాలని తెలిపారు.పాఠశాలలు,కళాశాలల ఆవరణలో పూలు,పండ్ల మొక్కలు నాటాలని,జిల్లాలో గనులు దృష్ట్యా ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నాయని,ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటడం ద్వారా ఉష్ణోగ్రతలు అదుపులో ఉంటాయని తెలిపారు.అటవీ భూముల తగాదాలు ఉన్నచోట వెదురు మొక్కలను నాటాలని, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రదేశాల లో మొక్కలను నాటాలని తెలిపారు. మున్సిపాలిటీల పరిధిలో చేపడుతున్న అక్రమ నిర్మాణాలపై కఠినంగా వ్యవహరించాలని,వాటిని ఎప్పటికప్పుడు తొలగించాలని తెలిపారు.

# అర్జీలు స్వీకరించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ జూన్ 16 :** మానకొండూర్ ఎమ్మెల్యే, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మంగళవారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ప్రజల నుంచి వినతి పత్రాలు స్వీకరించారు. నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ వ్యక్తిగత, సామాజిక,అభివృద్ధికి సంబంధించిన పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వినతి పత్రాలు పరిశీలించడమే కాకుండా బాధితుల సమస్యలను ఓపికగా విన్నారు.పాఠశాలలు, కళాశాల ల్లో ప్రవేశాలు,ఇందిరమ్మ ఇళ్లు,పింఛన్లు, తాగునీరు, రహదారులు, విద్యుత్, భూసంబంధ సమస్యలు తదితర అంశాలపై ప్రజలు తమ ఫిర్యాదులను సమర్పించారు. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే సూచనలు చేశారు. కొన్ని అత్యవసర సమస్యల విషయంలో అక్కడికక్కడే సంబంధిత శాఖల అధికారులతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. కాగా మరికొందరు ఆరోగ్య సమస్యలను డాక్టర్ కవ్వంపల్లి దృష్టికి తీసుకు వచ్చారు. ఈ సందర్భంగా హాస్పిటల్ రిపోర్టులను పరిశీలించి వారి తగు సూచనలు చేశారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ తెలిపారు.

## ప్రజలకు అందుబాటులోకి ఉంటూ

# సమర్థవంతమైన సేవలు అందించాలి

**-ఇల్లంతకుంట పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట జూన్ 16 :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు పోలీస్ స్టేషన్ల పనితీరును మరింత మెరుగుపరిచే దిశగా మంగళవారం రోజున ఇల్లంతాకుంట పోలీస్ స్టేషన్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈసందర్భంగా స్టేషన్ పరిధిలో నమోదైన కేసుల వివరాలు, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, స్టేషన్ రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు వివరాలు,రౌడీషీటర్లు మరియు నేరస్తులపై నిఘా అంశాలను సమీక్షించారు.అలాగే స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, ప్రజలకు అందిస్తున్న సేవలపై ఎస్పీ గారు ప్రత్యేకంగా ఆరా తీశారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ....ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా తక్షణమే స్పందించాలని, పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలన్నారు.అధికారులు,సిబ్బంది అందరూ విధులు సక్రమంగా నిర్వహించడం ద్వారానే శాంతిభద్రతలు అదుపులో ఉంటాయని సూచించారు.సిబ్బంది తమకు కేటాయించిన గ్రామాల పూర్తి సమాచారం దగ్గర ఉండాలని, పట్ట ణాల్లో,గ్రామాల్లో ఎలాంటి సంఘటనలు జరిగినా పై అధికారులకు తక్షణమే తెలియజేయాలని సూచించారు.రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత ముమ్మరం చేసి చోరీలు,గంజాయి అక్రమ రవాణా,అసాంఘిక కార్య కలాపాలపై కఠిన నిఘా కొనసాగిం చాలని సూచించారు.ముఖ్యంగా యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.ఎస్పీ గారి వెంట రూరల్ సి.ఐ నాగేశ్వరరావు, ఎస్.ఐ అశోక్, సిబ్బంది ఉన్నారు.



# నర్మాల ప్రాజెక్టు పరిరక్షణ సమితి కన్వీనర్‌గా గుంటి వేణు






**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 16 :** గంభీరావుపేట మండలం నర్మాల ప్రాజెక్టు పరిరక్షణ సమితి కన్వీనర్‌గా సిపిఐ జిల్లా కార్యదర్శి గుంటి వేణు రామ లక్ష్మణ పల్లె ముస్తాబాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కోఆర్డినేటర్లు గా ఓరుగంటి తిరుపతి ముస్తాబాద్‌బొజ్జ కనకయ్య వేములవాడ,బూస వేణు తంగలపల్లి మారువాడి సుదర్శన్ కొండాపూర్ ముస్తాబాద్ చెన్నమనేని పురుషోత్తమారావు బోయిన్పల్లి,కో కన్వీనర్లుగా అబ్దుల్ మజార్ గంభీరావుపేట కూర సురేష్ గంభీరావుపేట చాకలి రమేష్ గూడూరు ముస్తాబాద్, మిరియాలుకార్ శ్రీనివాస్ అవునూరు ముస్తాబాద్ ద్యాప దేవయ్య రాజన్నపేట ఎల్లారెడ్డిపేట బండారి బాల్రెడ్డి ఎల్లారెడ్డిపేట ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు కన్వీనర్ గుంటి వేణు తెలిపారు.

# గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన పాస్టర్‌కు సన్మానం



**చురకలు ప్రతినిధి,మంథని, జూన్ 16 :** ఇటీవల గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన పాస్టర్ కన్నూరి కృపావరం ను మంథని మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానించారు.మంగళవారం మంథని మండలంలోని గుంజపడగ గ్రామంలో గ్లోరియస్ ప్రార్థన మందిరంలో నిర్వహించిన మంథని మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ సహవాస కూడికజరిగింది. ఇటీవల 2000 మంది సంగీత కళాకారులు ఒకే చోట వాయిద్యాలు వాయించి గిన్నిస్ రికార్డు సృష్టించారు.ఈ సందర్భంగా గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించిన కృపావరము ను సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో మంథని డివిజన్ పాస్టర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కాంపల్లి దాస్, మంథని మండల యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కలవల సామ్యూల్, ప్రధాన కార్యదర్శి సిరిపురం అబ్రహం, పాస్టర్లు మంథని మార్క్, ఎలీషా తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్రూం ఇండ్లను మంజూరు చేయాలని వినతి



**చురకలు విలేకరి, మల్లాపూర్, జూన్ 16 :** మండలంలోని సాతారం గ్రామంలో ఖాళీగా ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను తమకు కేటాయించాలని కోరుతూ సర్పంచ్ కిషన్ కు వినతిపత్రాన్ని మంగళవారం అందజేశారు. గత మూడు సంవత్సరాల క్రితం 20 బెడ్రూంలు కేటాయించగా 12 మందికి మాత్రమే ఇండ్లను ఇచ్చారు. ఇంకా 8 ఇండ్లు ఖాళీగా ఉన్నాయని, అట్టి ఇండ్లను అర్హులైన వారి ఇప్పించాలని పలువరు నిరుపేదలు సర్పంచుకు వినతిపత్రాన్ని అందజేశారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

**-రోడ్డు నిబంధనలు తప్పనిసరిగా పాటించాలి**
**-రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా**

**చురకలు ప్రతినిధి, మంచిర్యాల, జూన్ 16 :** యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పిలుపునిచ్చారు. మంగళవారం మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలం తాళ్ల గురిజాల గ్రామంలో బెల్లంపల్లి రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించి అరైవ్ అలైవ్ కార్యక్రమంపై యువకులకు అవగాహన కల్పించారు.రోడ్డు ప్రమాదాలను నివారించే ప్రజల ప్రాణాలను కాపాడడమే లక్ష్యంగా రోడ్డు భద్రత నియమాలు,ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్,సీటు బెల్టు వినియోగం, గంజాయి,పదార్థాల వల్ల కలిగే నష్టాలపై వివరించారు.యువత క్రమశిక్షణతో, స్పష్టమైన లక్ష్యాలతో జీవితంలో ముందుకు వెళ్లాలని సూచించారు. యువత సరైన మార్గంలో నడిస్తే వారికి, వారి కుటుంబాలకు మేలు జరుగుతుందని సూచించారు.యువత దారి తప్పితే సమాజం అశాంతికి గురవుతుందన్నారు.వాహనం నడపడం



ఒక బాధ్యతగా భావించాలని కోరారు. 18 ఏళ్లు నిండిన వారే వాహనం నడపాలని సూచించారు.వాహనం నడిపే ప్రతి ఒక్కరు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని,రహదారి నిబంధనలు పాటించాలని కోరారు. ఎడమవైపు ప్రయాణించాలని, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని, ఇన్సూరెన్స్ అందుబాటులో ఉంచుకోవాలని కోరారు.మత్తు పదార్థాల విషయాల్లో కూడా యువత అత్యంత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు.క్షణిక ఆనందం కోసం మత్తు పదార్థాలను అలవాటు చేసుకోవద్దని కోరారు.స్నేహితుల ప్రలోభాలకు గురై మత్తు పదార్థాలకు బానిసైతే అది వ్యసనంగా మారి జీవితాలను నాశనం చేస్తుందన్నారు. యువత ఆరోగ్యకరమైన, బాధ్యతాయుత మైన జీవితాన్ని గడపాలని సూచించారు .ఆర్మీ, పోలీసు శాఖలో ఉద్యోగాల కోసం సిద్ధమవుతున్న పలువురు యువకులు ఉత్సాహంగా చేసిన పుష్యప్స్ ను సిపి పరిశీలించారు. ప్రతిభ కనబరిచిన యువకుడిని శాలువాతో సత్కరించి రూ 500నగదు బహుమతిని అందజేశారు.మంచిర్యాల డిసిపి ఏ .భాస్కర్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదా లను నివారించేందుకు ప్రతి గ్రామంలో ట్రాఫిక్ నిబంధనలు అమలయ్యేలా గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని కోరారు. డ్రంక్ అండ్ డ్రైవ్, ట్రిపుల్ రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్‌లు ప్రమాదాలకు ప్రధానంగా మారుతున్నాయని అన్నారు. రోడ్డు భద్రతతో పాటు వ్యక్తిగత క్రమ శిక్షణ కూడా ముఖ్యమని సూచించారు. గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగాన్ని అరికట్టేలా ప్రత్యేకంగా టాస్క్‌ఫోర్స్ బృందాలు పనిచేస్తున్నాయని తెలిపారు.ఎవరైనా గంజాయి,మత్తు పదార్థాల వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే సూచించారు.పాఠశాలలు, ప్రారంభమైన నేపథ్యంలో తల్లిదండ్రులు మైనర్ పిల్లలకు వాహనాలు ఇవ్వ కూడదని కోరారు.మైనర్ పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు,యజమానులపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏసిపి కిరణ్ కుమార్, రూరల్ సీఐ హనూక్, ఎస్ఐలు రామకృష్ణ, కిరణ్ కుమార్ లతోపాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



# సీనియర్ సిటిజెన్స్ కమిషన్ ఏర్పాటు చేయాలి

**-టాస్క రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహారావు**

**చురకలు ప్రతినిధి,జగిత్యాల జూన్ 16 :** సీనియర్ సిటిజెన్స్ సమస్యల పరిష్కారం, సంక్షేమము కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలని తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు డిమాండ్ చేశారని ఆ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ తెలిపారు.మంగళవారం తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల తో మాట్లాడుతూ సోమవారం హైదరాబాద్‌లో మెట్టు గూడ విజయపురి కాలానీలో మర్రి కృష్ణారెడ్డి



హాల్‌లో తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్‌రాష్ట్రశాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రపంచ వయోధి కుల వేధింపుల నివారణ అవగాహన రోజు సందర్భంగా జరిగిన సదస్సు విశేషాలను జిల్లాలోని సీనియర్ సిటిజెన్స్ సంఘాల ప్రతినిధులకు వివరించారు.ఈ సదస్సులో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ కోదండరాం, రిటైర్డ్ జస్టిస్ చంద్ర కుమార్,మాజీ ఎమ్మెల్సీ పి. సుధాకర్ రెడ్డి,ప్రొఫెసర్ మానస చెన్నప్ప, టాస్కా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ చౌదరి, వివిధ జిల్లాల అధ్యక్షులు,జగిత్యాల జిల్లా నుంచి జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,రాష్ట్ర ఉపాధ్యక్షుడు పి.హన్మంత్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గౌరిశెట్టి విశ్వనాథం, ఉపాధ్యక్షులు ఎం.డి. యాకూబ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సదస్సులో టాస్క రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహారావు మాట్లాడుతూ వయోధికు ల రక్షణ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని,పోలీస్‌శాఖ చట్టం మేరకు వేధింపులపై సత్వర చర్యలు తీసుకుంటేనే చాలా వరకు సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు.ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ వయోధికుల సంరక్షణ చట్టం పటిష్టంగా అమలకు, ప్రత్యేకంగా శాఖ ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలిని కోరారు. అనంతరం ఎమ్మెల్సీ కోదండరాం, తదితర ముఖ్య అతిథులతో పాటు జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్,కోరుట్ల డివిజన్ అధ్యక్షులు పబ్బా శివానందంలను మెమంటో లతో, పట్టు శాలువాలతో,యాదగిరి నర్సింహా స్వామి ప్రసాదాన్ని అందజేసి సన్మానించారు.పలువురు టాస్క ట్రస్ట్ కోసం స్వచ్ఛందంగా విరాళాలు ప్రకటించారు. వయోధికుల సేవల కోసం టాస్క రాష్ట్ర శాఖకు విరాళాలు అందజేయాలని కోరారు.

# మోదీ పాలనలో జరిగిన సంక్షేమం,అభివృద్ధి పై రచించిన పుస్తకాల పంపిణీ

**చురకలు ప్రతినిధి,ఎల్లారెడ్డిపేట జూన్ 16 :** దేశ ప్రధాని నరేంద్ర మోదీ 12 ఏళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి, సంక్షేమం పై రచించిన పుస్తకాలను ఎల్లారెడ్డిపేట మండల బిజెపి నాయకులు పలువురికి పంపిణీ చేశారు. దేశం కోసం ప్రధాని తీసుకున్న చారిత్రాత్మక నిర్ణయాలు, అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాల కు సంబంధించిన అంశాలతో రచించిన పుస్తకాలను బీజేపీ నాయకులు స్థానిక ప్రముఖ డాక్టర్ సత్యనారాయణ స్వామికి,ఫోటోగ్రాఫర్ పల్లవి ప్రభాకర్ రెడ్డి కి,వేద పండితులు రఘురామ శర్మ కు అందించారు.సేవ సుశాసనం పేదల సంక్షేమం, పేదలకు ఇళ్లు, ఉచిత గ్యాస్, తాగునీరు, రైతులకు పీఎం కిసాన్, పంట బీమా, ఆయుష్మాన్ భారత్ ద్వారా ఆరోగ్య భద్రత, రహదారులు, రైల్వేలు, డిజిటల్ ఇండియా అభివృద్ధి,యూపీఐ, స్టార్టప్ ఇండియా, ఆత్మనిర్భర్ భారత్‌కు ప్రోత్సాహం ప్రపంచ వేదికపై భారత ప్రతిష్ట పెంపు,ఇలాంటి ఎన్నో కార్యక్రమాల గురించి ఈ పుస్తకంలో వివరించడం జరిగిందనీ బిజెపి నేతలు వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కృష్ణ హరి, పూర్ణిమ, పిట్ల శ్రీశైలం, బాలకృష్ణ గౌడ్, బోనాల సాయి , రంజిత్, తిరుపతి, ఆంజనేయులు ,కొండయ్య, నిర్మల



,సురేష్ నాయక్ , బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరూపయోగమైన మరుగుదొడ్లు, మూత్రశాలలు

**-ఇక్కట్లకు గురి అవుతున్న మహిళలు**
**-పట్టించుకోని అధికారులు,ప్రజా ప్రతినిధులు**





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 16 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని టీజీ ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణంలోని మరుగుదొడ్లు మూత్రశాలు నిరూపయోగంగా ఉన్నాయి.దీనితో మహిళలు ఇబ్బందులకు గురి అవుతున్న అధికారులు గానీ ప్రజాప్రతినిధులు గాని పట్టించుకున్న పాపాన పోలేదు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని ఆర్టీసీ ప్రయాణ ప్రాంగణానికి ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన ప్రజలతోపాటు ధూమల అక్క పెల్లి వీర్నపల్లి మద్దిమల్ల గర్జనపల్లి సింగారం గ్రామాలకు చెందిన ప్రజలు ప్రతిరోజు ఆర్టీసీ బస్సుల్లో సుమారు వంద మంది మహిళలు రాకపోకలను కొనసాగిస్తారు. ప్రయాణ ప్రాంగణంలో మరుగుదొడ్లు మూత్రశాలలు ఉన్నాయని మహిళలు నమ్మకంతో వస్తే వారి పరిస్థితి దారుణం దీంతో మహిళలు చాలా ఇబ్బందులకు గురి అవుతున్నారు వెంటనే మహిళల ఇబ్బందులను గుర్తించి సంబంధిత అధికారులు ప్రజాప్రతినిధులు ప్రయాణ ప్రాంగణంలోని బోరుబావికి మరమ్మతులు చేపట్టి విద్యుత్తు మోటర్ బిగించి మరుగుదొడ్లకు మూత్రశాలలకు నీటి వసతి కల్పించి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని ప్రయాణికులు మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడును ప్రభుత్వ విఫ్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాసును జిల్లా కలెక్టర్‌ను సంబంధిత ఆర్టీసీ అధికారులను స్థానిక సర్పంచును ప్రయాణికులు కోరుతున్నారు.

# కో ఆర్డినేషన్ కమిటీ సభ్యుడిగా కాచే



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ జూన్ 16 :** మంథని నియోజకవర్గంలోని మంథని పట్టణానికి చెందిన శశిభూషణ్ కాచేను టిపిసిసి ఎన్నికల కమిషన్ కో ఆర్డినేషన్ కమిటీ సభ్యునిగా బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.టిపిసిసి ఎన్నికల కమిషన్ కో ఆర్డినేషన్ కమిటి సభ్యులు శశిభూషణ్ కాచెను ఎన్నికల కమీషన్ చేపట్టిన ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ఎస్ ఐ ఆర్ 2026 లో కాంగ్రేస్ కార్యకర్తల క్రియాశీలక పర్యవేక్షణ, అనుసంధానకర్త కర్తగా 5జిల్లాలు పెద్దపెల్లి, కరీంనగర్, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, జయశంకర్ భూపాల పల్లి కో ఆర్డినేటర్ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ నియమించారు.

# విద్యార్థుల రవాణా వాహనాలపై ప్రత్యేక తనిఖీ డ్రైవ్

**-నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు**
**-కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**




**చురకలు క్రైమ్ ప్రతినిధి, కరీంనగర్, జూన్ 16 :** కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో పాఠశాల విద్యార్థుల రవాణా వాహనాల భద్రతపై పోలీస్ మరియు రోడ్డు రవాణా శాఖ అధికారులు సంయుక్తంగా ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల రవాణాలో నిమగ్నమైన వాహనాల డ్రైవర్లకు రోడ్డు భద్రతా నియమాలు మరియు మోటారు వాహన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ తనిఖీలలో భాగంగా, ఫిట్‌నెస్ లేని 17 స్కూల్ బస్సులు మరియు 50 ఆటోలను సీజ్ చేయడం జరిగింది. అలాగే, సరైన పత్రాలు (రిజిస్ట్రేషన్,పర్మిట్, ఇన్సూరెన్స్) లేని 64 వాహనాలపై, యూనిఫాం ధరించని 13 మంది డ్రైవర్లపై, నంబర్ ప్లేట్ లేని వాహనం మరియు ఓవర్‌లోడింగ్‌తో నడుపుతున్న 9 వాహనాలపై చట్టపరమైన చర్యలు తీసుకున్నాము. మొత్తంగా 87 వాహనాలపై ఉల్లంఘనలు నమోదు చేశాము. "ప్రతి చిన్నారి భద్రత మనందరి బాధ్యత. పాఠశాల వాహనాల డ్రైవర్లు నిబంధనలను అతిక్రమిస్తే సహించేది లేదు. వాహనాలకు తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ మరియు ఇతర పత్రాలు ఉండాలి. వేగ నియంత్రణ పాటిస్తూ, మొబైల్ ఫోన్ వినియోగం లేదా మద్యం సేవించి వాహనాలు నడపడం వంటివి చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాము," అని కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీలు యాదగిరిస్వామి, వెంకటస్వామి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జి కవిత, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ అంజయ్య ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల ప్రజలకు మెరుగైన విద్య, వైద్యం అందించాలి

**-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా**

**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 16 :** గ్రామీణ ప్రాంతాల ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారుల ను ఆదేశించారు.సర్నాపూర్ (జి) మండల కేంద్రంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో గల మందుల గది, ఇంజక్షన్ గది,ఓపి విభాగం,ఇన్ పేషంట్, ఔట్ పేషెంట్,విభాగాలు, పలువార్డులు పరిశీలించారు. ఆసుపత్రికి సంబంధించిన మందులు, ఓపీ, తదితర రిజిస్టర్లను తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు .ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతిరోజు సమయపాలన పాటిస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ, వైద్య సేవలు అందించాలని తెలిపారు. అనంతరం కేజీబీవీ వసతి గృహాన్ని పరిశీలించారు. అధికారులు, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ వసతి గృహంలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల హాజరు శాతం పెంచాలని అన్నారు. ప్రతిరోజు విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని తెలిపారు. విద్యార్థులకు పుస్తకాలు, దుప్పట్లను పంపిణీ చేశారు. మోతాక్ పల్లి గ్రామం సుద్ద వాగులో ఇసుక రీచ్ ను పరిశీలించారు.ఎట్టి పరిస్థితుల్లో ఇసుక అక్రమ రవాణా జరగకూడద న్నారు.నిత్యం ప్రత్యేక నిఘా ఉంచి ఇసుక అక్రమ రవాణా జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుక



అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు. వాహనాలను జప్తు చేయాలని ఆదేశించారు. కేవలం మన ఇసుక వాహనం యాప్ ద్వారానే ఇసుక అమ్మకాలు జరగాలని పేర్కొన్నారు. ప్రభుత్వ ఆదాయానికి గండి పడే విధంగా ఇసుక అక్రమ రవాణా చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ తనిఖీలలో డిఈవో భోజన్న, తహసీల్దార్లు శ్రీకాంత్, ఎంపీడీవో పుష్పలత, ఆసుపత్రి వైద్యాధికారి ప్రమోద్ చంద్ర రెడ్డి, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

**-డీఈవో ప్రశాంత్ రెడ్డి**
**-హుజురాబాద్‌లో అక్షరాభ్యాసం కార్యక్రమంలో పాల్గొన్న డిఈఓ**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ జూన్ 16 :** ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య బోధన జరుగుతోందని నిరుపేద మధ్యతరగతి విద్యార్థులు ప్రభుత్వ విద్యను సద్వినియోగం చేసుకోవాలని డీఈవో ప్రశాంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హుజూరాబాద్ పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో అక్షరాభ్యాస కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ ఆర్ సుహాసిని, మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిఇఓ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలల్లో శిక్షణ పూర్తి చేసిన మెరిట్ కలిగిన క్వాలిఫైడ్ ఉపాధ్యాయులు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లోనూ అన్ని రకాల వసతులు ఉన్నాయని, ప్రైవేటు పాఠశాలలకు వెళ్లి అధిక ఫీజులు కట్టి తల్లిదండ్రులు ఇబ్బంది పడవద్దు అని ఆయన కోరారు. ఇటీవల కాలంలో ప్రభుత్వ పాఠశాల ల్లోనూ మంచి ఫలితాలు వస్తున్నాయని, ప్రాక్టికల్ ఓరియెంటెడ్ విద్యను అందిస్తు న్నామని తెలిపారు. కేవలం విద్య కే కాకుండా ఆటపాటలకు కూడా ప్రభుత్వ పాఠశాలల్లో ప్రాధాన్యత ఉంటుందని విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి ప్రభుత్వ విద్య తోడ్పడుతుందని తెలిపారు. ప్రభుత్వ విద్య జీవన నైపుణ్యాలను కూడా అందిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అకాడమిక్ సంబంధ విషయాలతో పాటు సిలబస్ ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షిస్తారని, నిబంధనల ప్రకారం ఎప్పటికప్పుడు పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. పాఠశాలల్లో పుస్తకాలతో పాటు విద్యార్థులకు యూనిఫారాలు ఉచితంగా అందజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయురాలు రాధిక, శోభ రాణి, కౌన్సిలర్లు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలు, ట్రాఫిక్, మాదకద్రవ్యాలపై
# అవగాహన కల్పించిన ఎస్పీ



**చురకలు ప్రతినిధి,నిర్మల్, జూన్, 16 :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో సర్నాపూర్ (జి) మండలం కుప్టీ గ్రామంలో నిర్వహించిన కార్డన్ అండ్ సెర్చ్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనుమతులు లేకుండా నడుపుతున్న 43 ద్విచక్ర వాహనాలను,8 ఆటోలను స్వాధీనం చేసుకొని, సంబంధిత నిబంధనల ప్రకారం జరిమానాలు విధించడమైనది. ఈ సందర్భంగా ఎస్పీ, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచిత వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాలు, సోషల్ మీడియా లింకులు, ఆన్‌లైన్ మోసాల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద సంఘటనలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీటుబెల్ట్ వినియోగించాలని సూచించారు.మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు సంభవించి ప్రాణనష్టం జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ముఖ్యంగా యువత గంజాయి వంటి మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గుడుంబా,తెల్లకల్లు వంటి మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. మాదక ద్రవ్యాలు కుటుంబాలు, సమాజాన్ని నాశనం చేస్తాయని తెలిపారు. గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రజలు పోలీసులకు సహకరించాలని, ప్రతి పౌరుడు నేర నివారణలో భాగస్వామి కావాలని జిల్లా ఎస్పీ తెలిపారు. నిర్మల్ జిల్లా ఏర్పడ్డాక మొట్ట మొదటి సారిగా ఒక ఎస్పీ,తమ గ్రామానికి వచ్చినందుకు కుప్టీ వాసులు చాలా ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ.జానకి షర్మిల తో పాటు, నిర్మల్ రూరల్ ఇన్స్పెక్టర్ కృష్ణ,ఎస్ఐ లు గణేష్, శ్రీకాంత్, రవీందర్, లింబాద్రి,పోలీసు,సిబ్బంది, సర్పంచ్,ప్రజా ప్రతినిధులు,పెద్ద ఎత్తున గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కార్పొరేట్
# పాఠశాలల దోపిడీని అరికట్టాలి

**-ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ డిమాండ్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట జూన్ 16 :** రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ పాఠశాలలు కార్పొరేట్ పాఠశాలల ఫీజుల దోపిడీకి అడ్డు అదుపు లేకుండా పోయిందని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు కుర్ర రాకేష్ అన్నారు. ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆయన మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాట్లాడుతూ అందుకు అధికారులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపిస్తూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రత్యేకంగా ఎల్లారెడ్డిపేట మండలంలో నర్సరీకి సుమారు 40వేల ఫీజును వసూలు చేస్తున్నారని ప్రైవేటు పాఠశాలల యజమాన్యాలు అధిక ధరలకు బుక్కుల అమ్మకాలు ప్రారంభించారని టై బెల్టు స్పెషల్ బుక్స్ పేరిట విద్యను వ్యాపారం చేస్తూ అధిక దోపిడీకి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కూతవేటు దూరంలో ఎంఈఓ ఆఫీస్ పక్కన బుక్కులు అమ్మినా విద్యార్థి నాయకులు వచ్చి ధర్నా చేసే వరకు ఇక్కడి విద్యాశాఖ అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని ఇప్పటికైనా మండలంలో ప్రైవేటు పాఠశాలల ఫీజుల దోపిడీపై బుక్కుల అమ్మకాలపై దృష్టి సారించి తక్షణమే చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల పక్షాన వారి హక్కుల కోసమై పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని అవసరమైతే ఎంఈఓ ఆఫీసులను ముట్టడిస్తామని హెచ్చరించారు. వారివెంట ఏఐఎస్ఎఫ్ సహాయ కార్యదర్శి సంకె వంశీ ఉన్నారు.